# పుస్తకం పోయింది

కాలజ్ఞానం రామారావు

[గోపి : కాలేజి స్టూడెంట్. మోహన్, శ్యాం : తోటి విద్యార్థులు, గోపి తల్లి. శివం, విజయ అతని తమ్ముడు చెల్లెలూ.]

[వంటగదిలో గోపి తల్లి వంట చేస్తూవుంటుంది. ప్రక్కనే చంటి వాడు ఆడుకుంటూ వుంటాడు. హాలులో ఓమూల టేబిల్. దాని మీద పుస్తకాలూ పేపర్లూ చిందర వందరగా పడుంటాయి. గోపి చికాగ్గా వాటిలో వెదుకుతూ వుంటాడు. తమ్ముడు శివం, చెల్లెలు విజయలు అక్కడే ఆడుకుంటూ వుంటారు.]

గోపి : అబ్బా. ఎక్కడ చూచినా కనబడదే. ఓరే శివాయ్, నా యింగ్లీషు పుస్తకం తీశావురా? అట్ట పచ్చగా వుందని తీసుకున్నావు గదూ. పుస్తకం ఏం చేశావో చెబుతావా వీపు చిదగ్గొట్టమంటావా?...ఒరేయ్...నీకేరా... దాంతో ఆడుతూ కూర్చున్నావా చదువు సంధ్యా లేక. ఏదీ......నా పుస్తకం ఎక్కడ పెట్టావో తీసుకురా...

శివం : నే తాకలే దన్నయ్యా. నీ పుస్తకం నే చూడనే లేదు.

గో : వెధవా, ఎక్కడో వేసి చూతనేలేదంటావ్. (చెవి మెలి వేస్తూ) చెపుతావా లేదా, ఎక్కడ పెట్టావో పుస్తకం. తీశావా లేదా నిజం చెప్పు...ఊ...

శి : (ఏడుస్తూ) లేదన్నయ్యా.. నాను తెలియనే తెలియదు...ఊ... నే తీయనేలేదు...ఊ...విజయ తీసిందేమో...నాకు తెలియనే తెలియదు.

గో : (అటు తిరిగి) ఏమే... తీశావా పుస్తకం. ఎక్కడ పెట్టావ్ (ఓ మొట్టు మొట్టుతాడు) ఊ చెప్పు. ఎక్కడ పెట్టావో తీసుకురా. ఊ...మాట్లాడవేం.

విజ : (వెక్కి వెక్కి ఏడుస్తూ) ఊఊ...నే తియ్యలే దన్నయ్యా... ఊఊ...నే చూడలేదు...నా పుస్తకం...తీసుకుని చదువుకున్నా. ...ఊ ఊ...నీ పుస్తకం నాకెందుకూ...

గో : వెధవలు. మీ యిద్దరితో పెద్ద పీడ ఐపోయింది. పుస్తకాలు కూడా మింగేస్తుంటే మీతో ఏలా చచ్చేది. ఎక్కడ పోయిందో ఏమో. వాడికి ఈరోజు మళ్ళీ ఇచ్చేస్తానని చెప్పాను. వాడు మొదటే నసిగాడు యివ్వడానికి. ఇకమీదట చచ్చినా యివ్వడు. పైగా దానికి డబ్బు వసూలుచేసే రకం. ఆరు రూపాయలు దండగ పోయాలింక.

తల్లి : (లోపల్నించే) ఏం రా శివాయ్, ఏడుస్తున్నావ్ ఎందుకే అమ్మాయి ఏడుస్తున్నావ్ నువ్వూను. ఏం పిల్లలబ్బా. ఒక్కటే కొట్లాడుకోవడాలు, రాగాలు తీయడమూను. ఎవరు మొక్కారురా స్వామీ యీ బిడ్డలు కావాలని. ఓరేయ్, గోపీ వాళ్ళని కాస్త భయపెట్టరాదట్రా.

గో : ఆ...వాళ్ళకి భయమనేదే వుంటే కొంప బాగానే వుండేది. వెధవపీనుగలు. ఎప్పుడూ ఆటలూ, పైగా పుస్తకాలూ, నా సామానులన్నీ కావాలి వీళ్ళకి. మొన్న బొత్తాం పోగొట్టారు కలం విరగ్గొట్టారు. ఈరోజు పుస్తకం మాయం జేశారు.

తల్లి : (చంకలో పిల్లాడితో ప్రవేశం) ఎందుకురా ఏడుస్తున్నారు పిల్లలూ. (యిద్దరూ తల్లిని చేరుతారు వెక్కి వెక్కి ఏడుస్తూ.) ఏం పెద్దరికంరా నీది. కాలేజీలో అడుగు పెట్టగానే పెత్తందారువయ్యావేం, పిల్లల్ని అలా బాదకపోతే. వాడి చెవి చూడు. అసలే ఎరుపువాడు. ఎంత ఎఱ్ఱబారిందో. పోను పోను మతి పోతోందిరా నీకు. పిల్లల్ని తన్నటమేనా నీ పెద్దరికం దేంట్లో లేకపోయినా. బుద్ధి లేకపోతే సరి.

గో : నువ్వు వెనకేసుకొచ్చే వాళ్ళిలా తయారయ్యారు. పైగా వాళ్లు చేసే తప్పులకి కొట్టక తిట్టక వదలాలను. నిన్న పెన్ విరగ్గొట్టారు, బొత్తాములు పోగొట్టారు. నేడు పూరి వాళ్ల పుస్తకం ఏదో ధర్మమా అని చదువుకోడానికిస్తే అది కాస్తా మటుమాయం జేశారు.

(౫౬-వ పేజీ చూడండి)

# చిత్రప్రశ్నలకు జవాబులు

—వంతెనలకు అల్లికలు దూలములకు క్రిందివైపు పెన్నుకువలెనూ, దూలములకు మీద కప్పుకువలెనూ ఉంటాయి. ఈ అల్లికలవల్ల వంతెనమీద పోయే రైలు బరువుని అల్లికలలోని దూలాలకి పంచగలగడమే గాక, క్రిందివైపు అల్లికలకీ పై అల్లికలకీ తేడా చేసే సౌకర్యములో తేడావుంది. వంతెన క్రిందనుంచి పడవలు వెళ్ళవలసి వస్తే వాటికి కావలిసిన ఖాళీలో తేడావుంది. ఇంతేమాత్రమే కాదు. క్రిందివైపు అల్లికలో రైలు బరువు 'యరలవ' అనే దూలానికి అడ్డు కమ్ములవల్ల అందాలి. అంటే ఈ కమ్ములు 'యరలవ' ని క్రిందికి నొక్కాలి. 'యరలవ' ఈ ఒత్తిడిని నిరోధిస్తుంది. అంటే పై దూలాలమీద సాగిపోయే రైలు బరువుని తాను కొంత భరిస్తుంది. అయితే అడ్డు కమ్ములు 'యరలవ' ని నొక్కడములో వంగుతాయి.

ఇక, మీదివైపు అల్లికలో రైలు బరువు అడ్డ కమ్ములను లాగడమువల్ల 'యరలవ'కి అందిస్తుంది. లాగుడుని నిరోధించే శక్తి ఎక్కువ ఇనప బడ్డీకి వంపుని నిరోధించే శక్తి కన్న. కనక ఈ రోజుల్లో వంతెనలు పై అల్లికలతో చేయబడడము మామూలు.

—వేళ్ళ మెటికలు ఎలా విరుగుతాయో నాకే సరైన సమాధానము లేదు. [illegible] చెప్తాను వినండి. కీళ్ళవద్దగ రెండు ఎముకలనీ కలిపి బంధించే నరాలకి తోడు రెండు ఎముకలకీ రాపిడి ఎక్కువగా ఉండకుండా చెయ్యడానికి చిక్కని ద్రవము చిన్న సంచిలో ఉంటుందట. మెటిక విరవడానికి నొక్కినప్పుడు ఈ ద్రవము ఒక వైపు నుంచి ఇంకొక వైపునకు పోయిచ్చి, అలాగ కాక, ఒక ఎముకని (తాను చిక్కనిది కనక) వెనక్కి తోస్తే ఈ రెండు ఎముక రెండింటిదానికి తాకి టక్కుమంటుంది కాబోలు. చిటికె వేసినప్పుడు మధ్యవేలుని బొటనవేలు పట్టిఉంచి వదిలేస్తుంది. అది బొటనవ్రేలి మొదటికి తగిలి చప్పుడౌతుంది. మెటిక విరిగినప్పుడు ఈ పట్టిఉంచే పనిని ఆ ద్రవము చేస్తోందేమో అంటారు శ్రీరామచంద్రరావుగారు.

—'సాము పగ' పుక్కిటిపురాణము




కాని సోదాచేసినవారు లేరు. అదే సాము పగబట్టి తిరుగుతూన్నట్టు ఎవరూ దాఖలా చూడలేదు.

—శరీరానికి కారము అవసరము లేదు. పాశ్చాత్యులు కారము తినరు. వారు మనకన్నా ఆరోగ్యవంతులూ, బలవంతులూ, దీర్ఘాయుష్కులూ కూడాను.

—పెరళ్ళలో పుట్టే 'హస్తములు' కుక్కగొడుగుల జాతి, కుక్కలు కొన్ని అవి చచ్చిన జీవపదార్థాలపై పుట్టి పెరుగును. వాటి రసము దివ్యా, నెత్తురూ కాదు. చెల్లరసానికి భిన్నమై ఎర్రగా




ఉన్న కారణముచేత అలాగు పెట్టేస్తారు. కాని అనుగుణంతో కాని వాటికి శుభాశుభాలతో సంబంధము లేదు. అయితే సామాన్యులు కొక్కపోవుటవల్ల కనికి ఏదో అనుభవము అంటగట్టేరు.

—వెచ్చబెట్టిన ద్రవాలు పలచనౌతాయి. అంటే త్వరగా ప్రవహిస్తాయి, బిందువు త్వరలో జారతాయి. ఎండలో కూర్చుని రాస్తే పెన్నులో సిరా త్వరగా జారదా మరి?

—గాలిలో ఒకభాగము ఆక్సిజనూ 4 భాగాలు నత్రజనీ ఉంటాయి. ఈ గాలిని పీల్చినప్పుడు ఆక్సిజను ఊపిరితిత్తుల నెత్తురు కాలవలలోని నెత్తురులోని సులికాలతో చేరి, వాటిని మందముగా దహిస్తుంది. ఆక్సిజనురెండొక్క జోరు ఎక్కువ కాకుండా నత్రజని కాస్తుంది. అచ్చంగా ఆక్సిజను పీలిస్తే ఈ "దహనము" జోరై ఊపిరితిత్తుల్ని పాడిస్తుంది. అయితే క్షయరోగులకి ఆక్సిజను గొట్టాలు ముక్కులో పెట్టుదురు. నిజమే వారు బలహీనతవల్ల కావలిసినంత గాలిని పీల్చలేరు. కనక పీల్చినంతలో వారి నెత్తురు సత్రీకరణ అంతయు ఆక్సిజనుగా వారికి అందవలెనని ఈ గొట్టాలు పెట్టుదురు. ఉన్నత శిఖరాలు ఎక్కేవారికి ఇలాగే ఆక్సిజను పెట్టాలి. శిఖరాల కొస గాలి పలచన. కనక కావలిసినంత ఆక్సిజని అందడానికి ప్రతిసారి తంటాలుపడి గాలి పీల్చాలి. ఆక్సిజను గొట్టాలుంటే ఈ అవస్థ లేదు ★

## పుస్తకం పోయింది

(43-వ పేజీ తరువాయి)

కడుపు నచ్చే మింగేలా ఉన్నారు కని వెధవలు.

తల్లి: (పిల్లలతో) ఎందుకు తీస్తార్రా వాడి పుస్తకాలూ? ఎక్కడ పెట్టారమ్మా? తెచ్చిచ్చెయ్యండి. అది పుసకి కూడా కాదట.

పిల్లలు: (ఏడుస్తూ) మేం తీయలేదమ్మా. మేం ఆడుకుంటూ కూర్చున్నాం. ఆ టేబిల్ దగ్గరే వెళ్లలేదు.

తల్లి: (గోపతో) వాళ్ళెందుకు తీస్తార్రా, తెలియదని చెబుతుంటేనూ. ఎక్కడ పారేసుకున్నావో. ఏ కాగితాల్లో వాళ్ళకి చిక్కినవి వాళ్ళ మీదాగ పోగుబడుతున్నాయి. నిదానంగా చూడు రాగా పుస్తకాలో గాని, ఆ గదిలో గాని ఏమున్నా పెట్టావేమో. ఆ టేబిల్ చూడూ. ఆ పుస్తకాల్లో ఎక్కడ కలిసిపోయిందో. రెండు కళ్లూ తెరిచి నిదానంగా చూడు అక్కడే వుంటుంది.

గో: (చిరాగ్గా) రెండు కళ్లూ నాకు. వెయ్యి కళ్ళతో చూసినా కనపడటం లేదు ఉంటేనా, కనబడ్డానికి. టేబిల్ పైనా లేదు,

## ★ పుస్తకం పోయింది ★

లోపలా లేదు. పెట్టెలోనూ లేదు. వాడివద్దనుండి తీసుకున్నదీ మరి నాకు బాగా జ్ఞాపకముంది. మరెక్కడ పోయిందని? వాడికి రోజు యిస్తానని ప్రామిస్ చేశాను. ముక్కుతో ఏడుస్తాడు యివ్వకుంటే. ఎక్కడ పోయిందో యేమో. అబ్బా టైమయిపోయింది. ఇంక అర్ధగంటే వుంది. నాకు కంచంవేసి త్వరగా వడ్డించు నీకు పుణ్యముంటుంది. నే స్నానంచేసి వస్తా నిముషంలో. (వెళ్లుతాడు తొందర, చీకాకులతో)

* * *

[కాలేజీలో క్లాసు బయట విద్యార్థులు నిలబడి వుంటారు. కొందరు లోపల కూర్చునివుంటారు. ఇంకా బెల్ కొట్టడానికి ఐదు నిమిషాలుంది. గోపి తొందర తొందరగా వస్తాడు.]

మోహన్ : (పోతున్నవాడ్ని ఆపుతూ) హాలో గోపీ. చాలా తొందరగా వస్తున్నావ్. ఏం మొహం అల్లా వుంది. పుస్తకం రాత్రంతా నూరి తాగినట్లుంది. ఏదీ పుస్తకం తెచ్చావా, తెస్తానన్నావ్?

గో : (తడబడుతూ) సారీ బ్రదర్. రాత్రి చదవడానికే కాలేదు. అట్టే పెట్టేశాను. వెరీ సారీ, నీకీ రోజు యిస్తానన్నాను. కాలేజీకి లేటవుతుందన్న తొందరలో రెండు మెతుకులు ఆదరాబాదరా తిని బయటపడేదాంట్లో దాని సంగతే మరచిపోయా. రేపు తప్పక తెచ్చిస్తాను. (వెళ్ళబోతాడు.)

మో : (ఆపుతూ) పోనీలే వోయ్. నాదగ్గర నోట్సు వుందిలే. ఇంకో రెండు రోజులు పెట్టుకున్నా ఫర్వాలేదు. నిలబడు. మీ ఫ్రెండ్ శ్యాం కూడా యింకా రాలేదు. లోనికి వెళ్లి యేం చేస్తా వస్తాడే. నిలబడు వెళ్లుతాం.

గో : (కొంచెం తెరపిగా నిలబడతాడు భారంగా వూపిరిపీలుస్తూ) శ్యాం యింకా రాలేదు. లోపల వెళ్లి కూర్చుందాం పద. తొందరగా రావటంలో చెమటపోస్తోంది వెధవ మొండకు.

మో : చల్లగా చింత చెట్టుకింద నిలబడితే ఎంత అలసటన్నా తీరుతుందిలే. గంట కాగానే వెళ్లొచ్చు. అదుగో శ్యాంకూడా వచ్చాడు.

శ్యాం : (ప్రవేశిస్తూ) హల్లో మోహన్. హల్లో గోపీ. ఏం బయట నిలబడ్డారు. యింకా యింగ్లీషు లెక్చరర్ రాలేదా?

మో : ఇంకా బెల్లే కాలేదు. అందుచేత నిలబడ్డాము.

శ్యాం : (పుస్తకం తీస్తూ) మరిచా గోపీ. ఇదుగో. నిన్న నీవు యింటికిపోతూ యీపుస్తకం చూడ్డానికిచ్చినవాడివి, అట్టే వెళ్లిపోయావు తీసుకోకుండానే. నేనూ మాటల్లోమరచిపోయాను ఇవ్వడం. మోహన్, నీ పుస్తకం రేపిస్తాడు లేవోయ్. పాపం నిన్న వాడు తీసుకునేపోలేదు. ఏం చదువుతాడు?

> టీచరు: అరే! గోపాల్ బోర్డు చెరపరా.
>
> గో : నేను చెరపనుసార్!
>
> టీ: ఎందుకనిరా?
>
> గో: నిన్ననే కదండిసార్, చెప్పింది మీరు. చెరపకురా చెడెదవు. అని.
>
> —జి. సత్యనారాయణ, పాన్నకల్లు.

మో : ఒరిసీ! ఇంతసేపూ ఛదవటానికి పడలేదని, మరచిపోయానని చెప్పావిందుకేనా? ఏదో యికనన్నా కాస్త భద్రంగా తీసుకుపోయి చదువుకొనితీసుకురా. ఈరోజులా చెయ్యకు. (మోహన్, శ్యాంలు నవ్వుకుంటారు)

గో : (వేలుకరుచుకుని) అరెరె. మరిచేపోయానురా. నీ కిచ్చినట్టు. దానికోసం పెద్దసీన్ అయ్యింది.

శ్యాం : అంతా తెలుసులే నీ గొప్ప. వొస్తూవొస్తూ మీయింటికెళ్లా వొస్తావేమోనని. మీఅమ్మ అంతా చెప్పింది. నీ మతిమరుపులో పుస్తకం ఎవరికో యిచ్చి పాపం చికాకురని నోరులేని ఆ కుర్రకుంకల్ని పట్టుకు తన్నావట. గొప్ప వీరుడివేనోయ్. మంచి స్నేహితుడివిరా బ్రదర్. గర్వపడాలి మేము.

[గంట మ్రోగుతుంది. అందరూ లోనికి పోతారు.]

★

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ 1-0-0
ఆంధ్ర గ్రంథమాల, మదరాసు 1

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras